

గాడిద పాలను పితుకుతున్న విక్రయదారులు

గాడిద పాలకు భలే గిరాకీ

లీటర్ ధర సుమారు రూ.10 వేలు

- పిల్లల దగ్గు, దమ్ము నివారణకు వినియోగం
- నాందేడ్ నుంచి వచ్చిన 10 కుటుంబాలు
- ఊరూరా తిరుగుతూ అమ్మకాలు
- షాద్‌నగర్ ప్రాంతంలో విక్రయిస్తున్న 10 కుటుంబాలు

7

'గంగి గోవు పాలు గరిటెడైనను చాలు.. కడివెడైననేమి ఖరము పాలు' ఆవు పాల ముందు, గాడిద పాలు దేనికి పనికిరావని దీని అర్థం. ప్రముఖ కవి వేమన అన్న మాటలు నేడు తారుమారయ్యాయి. ఇప్పుడు గాడిద పాలకు ఆవుపాల కంటే మార్కెట్‌లో డిమాండ్ పెరిగింది. మామూలుగా గేదె, ఆవు పాలు లీటరుకు రూ.80 నుంచి రూ.100 వరకు ఉంటుంది. కానీ, గాడిద పాలు మాత్రం సుమారు రూ.10,000 పలుకుతోంది అంటే అతిశయోక్తి కాదు. ఇంత ధర ఏమిటి? వీటిని ఎందుకు వినియోగిస్తారు అని ఆలోచిస్తున్నారా? ఈ విషయాలతో పాటు షాద్‌నగర్ పరిసరాల్లో గల్లీగల్లీ తిరుగుతూ గాడిద పాలు విక్రయిస్తున్న వారి వివరాలతో ప్రత్యేక కథనం.



సర్వేకు ససేమిరా!

డిజిటల్ పంట సర్వే చేయలేమంటున్న ఏఈవోలు

ఒక్కరితో సాధ్యం కాదంటున్న వ్యవసాయ విస్తరణ అధికారులు

7



అవార్డుతో ఉమాదేవి

తాండూరు మహిళకు గ్లోబల్ అవార్డు

జ్యూట్ బ్యాగు తయారీ, విక్రయాలకు దక్కిన గుర్తింపు

7





ఆశలు రేపిన నైరుతి

వానాకాలంలో విస్తారంగా వర్షాలు

ఈ వానాకాలం సీజన్ దాదాపు ముగిసింది. నైరుతి రుతుపవనాలు నిష్క్రమించి త్వరలో ఈశాన్య రుతుపవనాలు ప్రవేశించనున్నాయి. వానాకాలం సీజన్(నైరుతి కాలం)లో ఆశించిన స్థాయి కంటే అధికంగా వర్షాలు కురిశాయి. దీంతో ఉమ్మడి జిల్లాలో గతేడాది కంటే దాదాపు 10శాతం అధికంగా సాగు పెరిగింది. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు అక్కడక్కడ కొంత పంటనష్టం జరిగినప్పటికీ మొత్తం మీద వానాకాలం సీజన్ ఆశాజనకంగా ఉంది. వాతావరణ పరిస్థితులు అనుకూలించడంతో దిగుబడి గణనీయంగా పెరగవచ్చని అధికారులు అంచనా వేస్తున్నారు.

- ఉమ్మడి జిల్లాలో అధిక వర్షపాతం నమోదు
- వికారాబాద్ జిల్లాలో 36శాతం అధికం
- గతేడాది కంటే 10శాతం పెరిగిన సాగు
- భారీగా దిగుబడి వచ్చే అవకాశం
- ఇటీవల కురిసిన వర్షాలతో కొంతమేర నష్టం

(ఆంధ్రజ్యోతి, రంగారెడ్డి జిల్లా ప్రతినిధి)

ఈ వర్షాకాలం సీజన్‌లో ఉమ్మడి జిల్లాలోని దాదాపు అన్ని ప్రాంతాల్లో విస్తారంగా వర్షాలు కురిశాయి. దీంతో వరి సాగు అనూహ్యంగా పెరిగింది. సీజన్‌లో వికారాబాద్ జిల్లాలో 36శాతం అధిక వర్షపాతం నమోదు కావడం గమనార్హం. అలాగే సగటు కంటే రంగారెడ్డి జిల్లాలో 27శాతం, మేడ్చల్ జిల్లాలో 18 శాతం అధికంగా వర్షాలు కురిశాయి. సాగు కూడా

మిగతా 7వ పేజీలో...

నేటి నుంచి సీపీఎం జిల్లా మహాసభలు

- హాజరుకానున్న రాష్ట్ర నేతలు

తాండూరు, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): సీపీఎం వికారాబాద్ జిల్లా తృతీయ మహాసభలు తాండూరులో శనివారం నుంచి ప్రారంభంకానున్నాయి. ఈనెల 19, 20వ తేదీల్లో జరగనున్న సభలకు సర్వం సిద్ధం చేసినట్లు పార్టీ నాయకుడు శ్రీనివాస్ తెలిపారు. మొదటిరోజు భారీ ర్యాలీ, బహిరంగ సభ నిర్వహించడం జరుగుతుందని, పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం హాజరవుతారని తెలిపారు. రెండో రోజు 200 మంది ప్రతినిధులతో సభ ఉంటుందని, ఈ సభలో రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యుడు జాన్‌వెస్లీ, రాష్ట్ర కమిటీ సభ్యులు ఆర్. వెంకటరాములు, జగదీష్‌లు పాల్గొంటారని తెలిపారు. ఈ మహాసభలో భవిష్యత్ కార్యచరణను రూపొందిస్తున్నట్లు తెలిపారు.



ఈఎన్‌టీ డాక్టర్ల నైపుణ్యం అసాధారణం

ఈ విభాగంలో గొప్ప పురోగతి సాధించాం

వారంలో ఒకరోజు ఉచితంగా వైద్య సేవలందించాలి

సౌత్‌జోన్ ఈఎన్‌టీ సర్జన్స్ సదస్సులో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ

వైద్యానికి అడ్డాగా హైదరాబాద్

శామీర్‌పేట, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): దేశంలోనే హైదరాబాద్ నగరం ప్రధాన వైద్య కేంద్రంగా మారిందని గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ తెలిపారు. దేశం నుంచే కాకుండా విదేశాల నుంచి కూడా రోగులు చికిత్స నిమిత్తం వస్తున్నారని అన్నారు. ప్రత్యేకంగా ఈశాన్య రాష్ట్రాల నుంచి పెద్ద సంఖ్యలో రోగులు నగరానికి వస్తున్నారని తెలిపారు. శుక్రవారం

మిగతా 6వ పేజీలో...



జ్యోతి వెలిగించి సదస్సును ప్రారంభిస్తున్న గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ



గోనూరు గేటు సమీపంలో ఎర్రబారిన పత్తిచేను

ఎర్రబారుతోంది

- వర్షాలతో రాలిపోయిన పత్తి పూత
- నల్లబారుతున్న కాయలు
- పెట్టుబడులు రాని పరిస్థితి
- ఆందోళనలో పత్తి రైతులు

తాండూరు రూరల్, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి) : ప్రతీ ఏటా పత్తి రైతు చిత్తవుతున్నాడు. అతివృష్టి, అనావృష్టితో కోలులేకపోతున్నాడు. సాగు కోసం పెట్టిన పెట్టుబడులు కూడా రాలేని పరిస్థితి నెలకొంది. వర్షాలకు కొంత పంట దెబ్బతినగా, ఉన్న కొద్ది పంట అమ్ముకుందామంటే గిట్టుబాటుధర లేక దిగాలు చెందుతున్నాడు. ఎకరాకు 8 నుంచి 10క్వింటాళ్ల దిగుబడి రావాల్సిన పత్తి ప్రస్తుం 5 క్వింటాళ్ల దిగుబడి వచ్చే అవకాశం కనిపించడం లేదు. తాండూరు మండల పరిధిలో ఈసారి 6,485 ఎకరాల్లో పత్తి పంటను సాగు చేశారు. భారీ వర్షాలు కురియడంతో పంట నీటమునిగి పూత, కాత నేలరాలాయి. చేను ఎర్రబారుతోంది. కొమ్మలు నీటిలో నాని తెగుళ్ల సోకి దెబ్బతిన్నాయి. ఆగస్టు, సెప్టెంబరు నెలల్లో అధిక వర్షాల కారణంగా పంట ఎదగలేక దెబ్బతిన్నది. పత్తి దిగుబడులు తగ్గే అవకాశం ఉందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎకరా పత్తి సాగు చేయడానికి కనీసం రూ.30వేల నుంచి రూ.40వేల వరకు పెట్టుబడి పెట్టామని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. తాండూరు మండల పరిధిలోని గోనూరు గ్రామ శివారులో 200 ఎకరాల వరకు పత్తిపంట వర్షానికి దెబ్బతిందని రైతు గోపాల్‌రెడ్డి, గోవింద్, హరినాథ్‌రెడ్డిలు పేర్కొన్నారు. చంద్రవంచ, బెల్కటూర్, బిజ్వార్, బొంకూరు, గుంతబాస్పల్లి, ఉద్దండాపూర్, సంకిరెడ్డిపల్లి, చింతామణిపట్నం, పర్వతాపూర్, చెంగోల్ తదితర గ్రామాల్లో రైతులు పత్తి సాగుచేయగా, వర్షాలకు ఎర్రబారుతోంది. ఉన్న కొద్ది పాటి చేతికొచ్చిన పత్తి పంటను అమ్ముకుందామంటే సీసీఐ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడంతో దళారులకు తక్కువ ధరకు విక్రయించిన నష్టపోతున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు తాండూరు ప్రాంతంలో ప్రభుత్వం తరఫున సీసీఐ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలి



తాండూరు మండల పరిధిలోని పత్తిని కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం సీసీఐ ద్వారా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలి. కొనుగోలు కేంద్రం లేకపోవడంతో దళారులు తమకు తేమ పేరుతో కొర్రీలు పెట్టి తక్కువ ధరకు కొనుగోలు చేస్తున్నారు.

- గోపాల్‌రెడ్డి, రైతు, గోనూరు

నష్టపరిహారం అందించాలి



భారీ వర్షాలతో మండల పరిధిలో చాలా వరకు పత్తిపంట దెబ్బతిన్నది. దీంతో పెట్టిన పెట్టుబడి సైతం రాని పరిస్థితి ఏర్పడింది. వ్యవసాయ అధికారులు సర్వే చేసి పంట నష్టపోయిన రైతుల వివరాలు సేకరించి పరిహారం అందజేయాలి.

- గోవింద్, రైతు, గోనూరు

రుణమాఫీపై అపోహలొద్దు

- ట్రిబుల్ ఆర్‌తో ప్రతీ రైతు అభివృద్ధి
- వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు
- ప్రతీ ఇంటికి ఆరు గ్యారెంటీలు : స్పీకర్ ప్రసాద్‌కుమార్

మర్పల్లి, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): రైతు రుణమాఫీ విషయంలో అపోహలను నమ్మరాదని, తప్పనిసరిగా డిసెంబరు 9 నాటికి రైతు రుణమాఫీ పూర్తి స్థాయిలో జరుగుతుందని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్‌శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. శుక్రవారం మర్పల్లి మార్కెట్ కమిటీ పాలకవర్గ ప్రమాణ స్వీకారానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కాంగ్రెస్‌పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రాష్ట్ర ప్రభుత్వం విడతల వారీగా రైతులకు రుణమాఫీ అమలు చేస్తున్నదన్నారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో ట్రిబుల్ ఆర్‌తో ప్రతీ రైతు అభివృద్ధి చెందుతాడని చెప్పారు. వికారాబాద్ నియోజకవర్గంతో పాటు ఉమ్మడి రంగారెడ్డి జిల్లాను అభివృద్ధి చేసేందుకు స్పీకర్ ప్రసాద్‌కుమార్ కృషి చేస్తున్నారన్నారని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చేందుకు ప్రసాద్‌కుమార్ నాయకులను ఏకతాటిపైకి తీసుకొచ్చారన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీలను ప్రతీ ఇంటికి చేరేలా ప్రభుత్వం పని చేస్తున్నదన్నారు. గత ప్రభుత్వం చేసిన అప్పులను తీర్చుతూ సంక్షేమ పథకాలను అమలు



మాట్లాడుతున్న స్పీకర్ ప్రసాద్‌కుమార్ పక్కన మంత్రి తుమ్మల, చీఫ్ విప్ మహేందర్‌రెడ్డి

మిగతా 8వ పేజీలో...



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ గౌతమ్

గ్రూప్-3 పరీక్షకు 118 కేంద్రాలు

- కలెక్టర్ గౌతమ్

మేడ్చల్ ప్రతినిధి, అక్టోబర్ 18(ఆంధ్రజ్యోతి): గ్రూప్-3 పరీక్షకు జిల్లాలో 118 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ గౌతమ్ తెలిపారు. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహిస్తున్న గ్రూప్-2, 3 పరీక్షల ఏర్పాట్లపై సీఎస్ నిర్వహించి వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ మాట్లాడుతూ నవంబరు 17, 18 తేదీల్లో నిర్వహించనున్న గ్రూప్-3 పరీక్షకు జిల్లాలో 7స్ట్రాంగ్ రూమ్‌లు ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ వివరించారు.గ్రూప్- 3 పరీక్షకు 71,356 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరుకానున్నట్లు తెలిపారు. సమావేశంలో డీఆర్‌వో హరిప్రియ, ఇతర అధికారులు పాల్గొన్నారు.



డ్రోన్ల కలకలం

- స్పష్టత ఇవ్వని అధికారులు

బొంరాస్‌పేట్, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): బొంరాస్‌పేట్ మండలంలోని వివిధ గ్రామాల్లో గురువారం రాత్రి ఆకాశంలో డ్రోన్లు తిరగడం కలకలం రేపింది. ఒకేసారి 4 నుంచి 5 వరకు డ్రోన్లు తిరగడంతో ప్రజలు భయాందోళనకు గురయ్యారు. దుద్యాల మండలంలోని పలు గ్రామాల్లో గతంలో డ్రోన్లు తిరిగినట్లు ఆయా గ్రామాల ప్రజలు తెలిపారు. కాగా దుద్యాల మండలంలో ఫార్మా కంపెనీ కోసం భూసేకరణ జరుగుతున్న విషయం తెలిసిందే. డ్రోన్‌లు తిరగడంపై అధికారులు స్పష్టత ఇవ్వాలని ప్రజలు కోరుతున్నారు.

హోంవర్క్ చేయలేదని..

విద్యార్థుల చొక్కాలు విప్పించిన టీచరు

- ఆగ్రహం వ్యక్తం చేసిన తల్లిదండ్రులు, విద్యార్థి సంఘాలు

మేడ్చల్ టౌన్, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి) : దసరా సెలవుల్లో హోంవర్క్ చేయకపోవడంతో ఓ ప్రైవేటు పాఠశాల యాజమాన్యం విద్యార్థులను చొక్కాలు విప్పించి పాఠశాల ఆవరణలో మోకాళ్లపై కూర్చోబెట్టి హోంవర్క్ చేయించిన ఉదంతం శుక్రవారం వెలుగు చూసింది. మేడ్చల్ మండలంలోని పూడూరు గ్రామంలో సేయింట్ మేరీస్ ప్రైవేటు పాఠశాలకు చెందిన 8వ, తరగతి విద్యార్థులకు దసరా సెలవుల్లో ఇంటి వద్ద పూర్తి చేయాల్సిన హోంవర్క్‌ను ఇచ్చారు. దీంతో కొందరు విద్యార్థులు హోంవర్క్ పూర్తి చేయకపోవడంతో క్లాస్ టీచర్ విద్యార్థుల చొక్కాలు విప్పించి పాఠశాల ఆవరణలో మోకాళ్ల పై కూర్చోబెట్టి హోంవర్క్ చేయించారు. విషయం తెలుసుకున్న స్థానికులు పాఠశాలకు చేరుకుని పైశాచికంగా విద్యార్థులను శిక్షించటం చూసి ఉపాధ్యాయులను నిలదీశారు. దీంతో పాఠశాల యాజమాన్యం విద్యార్థులకు చొక్కాలు తొడిగించి క్లాస్ రూముల్లోకి పంపారు. హోంవర్క్ చేయని విద్యార్థుల చొక్కాలు విప్పించి తోటి విద్యార్థులు చూస్తుండగా పాఠశాల ఆవరణలో కూర్చోబెట్టడం శోచనీయమన్నారు. కాగా విద్యార్థులు సెలవుల్లో పూర్తి చేయాల్సిన హోంవర్క్ పూర్తి చేయక పోవటంతో వారి తల్లిదండ్రులకు తెలియజేశామని, మూడు రోజుల గడువు ఇచ్చామని కళాశాల యాజమాన్యం పేర్కొంది. విద్యార్థుల్లో చదువు పట్ల భయం, భక్తి ఉండాలన్న ఉద్దేశంతో చేశామే తప్పా, విద్యార్థులను ఇబ్బంది పెట్టడానికి కాదని పాఠశాల యాజమాన్యం తెలిపింది. కాగా విషయం తెలుసుకున్న ఎస్ఎఫ్ఐ నాయకులు పాఠశాల గుర్తింపు రద్దు చేయాలని డిమాండ్ చేశారు.



చొక్కాలు విప్పి హోంవర్క్ చేస్తున్న విద్యార్థులు

అక్షరాస్యతతోనే మహిళాభివృద్ధి

పరిగి, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): అక్షరాస్యతతోనే మహిళాభివృద్ధి సాధ్యమని పరిగి ఇన్‌చార్జి ఎంఈవో గోపాల్, హెచ్ఎం గోపాల్ అన్నారు. అంతర్జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా శుక్రవారం పరిగిలోని బాలికల ఉన్నత పాఠశాలలో కార్యక్రమాన్ని నిర్వహించారు. మహిళల అక్షరాస్యత కోసం ప్రభుత్వాలు కూడా కృషి చేస్తున్నాయని తెలిపారు.



పశువులకు టీకాలు వేస్తున్న పశువైద్యాధికారి శ్వేత


పశువులకు గాలికుంటు నివారణ టీకాలు తప్పనిసరి

ధారూరు, అక్టోబరు 18(ఆంధ్రజ్యోతి): పశువులకు గాలికుంటు నివారణ టీకాలు వేస్తున్నామని ధారూరు పశువైద్యాధికారి శ్వేత తెలిపారు. మండల పరిధిలోని ధారూరు, దోర్నాల్, మైలారం గ్రామంలో శుక్రవారం ఆమె పశువైద్య సిబ్బందితో కలిసి పశువులకు గాలికుంటు నివారణ టీకాలను వేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు ఆవులు, ఎడ్లు, గేదెలకు గాలికుంటు వ్యాధి రాకుండా ముందు జాగ్రత్తగా టీకాలు వేయించాలని సూచించారు. ధారూరు, దోర్నాల్, మైలారం గ్రామాల్లో 1050 పశువులకు గాలికుంటు నివారణ టీకాలు వేశామని ఆమె చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎల్ఎస్ఏ శ్యామరావు, సిబ్బంది బాబురావు, రమేశ్, భీమయ్య, యాదయ్య, అమృతయ్యలు పాల్గొన్నారు.

వైద్యానికి అడ్డాగా హైదరాబాద్

(5వ పేజీ తరువాయి)

శామీర్‌పేట మండలం తూంకుంట పరిధిలోని అలంకృత రిసార్ట్‌లో నిర్వహించిన సౌత్ జోన్ ఈఎన్‌టీ సర్జన్స్ కాన్ఫరెన్స్-2024కు ముఖ్య అతిథిగా హాజరైన గవర్నర్ జ్యోతి వెలిగించి ప్రారంభిచారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ వైద్య రంగంలో ఈఎన్‌టీ సర్జన్స్ అసాధారణ నైపుణ్యం, నిపుణుల సామర్థ్యానికి ప్రజల నుంచి మంచి గుర్తింపు లభిస్తోందన్నారు. ఈ సదస్సు వైద్యపరమైన ప్రయత్నం మాత్రమే కాదని, ఇది అత్యున్నత విజ్ఞాన వేదికన్నారు.



సదస్సులో మాట్లాడుతున్న గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ

ఈఎన్‌టీలో అధునాతన అభివృద్ధి


ఈ సదస్సు ఈఎన్‌టీ వైద్య రంగంలో అధునాతన పురోగతిపై చర్చించేందుకు ఏర్పాటు చేసినట్లు గవర్నర్ తెలిపారు. వైద్య రంగంలో ఈఎన్‌టీ విభాగం గొప్ప అభివృద్ధిని సాధించిందన్నారు. న్యూరో సర్జరీ, ప్లాస్టిక్ సర్జరీ, తల, మెడ శస్త్ర చికిత్స వంటి సూపర్ స్పెషలిస్టులు పనిచేయడానికి అనుమతిస్తున్నారన్నారు. ఈ సదస్సుకు దక్షణాది రాష్ట్రాలతో పాటు దేశ, విదేశాల నుంచి అధ్యాపకులు రావడం గొప్ప ఆలోచనల మార్పిడికి ఒక వేదికగా నిలిచిందన్నారు.

నాణ్యమైన వైద్యం అందుబాటులో ఉంచాలి

నాణ్యమైన ఆరోగ్య సంరక్షణ అవసరమైన వారికి అందుబాటులో ఉండాలని, ధరలను గణనీయంగా తగ్గించాలని గవర్నర్ హితవు పలికారు. అసోసియేషన్ ఆఫ్ ఓటలారింగాలజిస్ట్ ఆఫ్ ఇండియా టీజీ సౌత్‌జోన్ కాన్ఫరెన్స్ ఆర్గనైజింగ్ చైర్మన్ డాక్టర్ దీనదయాళ్ మాట్లాడుతూ ఈ ఈవెంట్ సాంకేతికత, ఈఎన్‌టీ సేవలను ఎలా మారుస్తోందో అన్వేషించే కీలకమైన పరిస్థితులను సూచిస్తుందని వివరించారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వైద్య రంగాన్ని విప్లవాత్మకంగా మార్చబోతుందని తెలిపారు. ఈ సదస్సులో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు, కేరళ, కర్ణాటక రాష్ట్రాల నుంచి దాదాపు వెయ్యి మందికి పైగా ఈఎన్‌టీ వైద్యులు, ప్రతినిధులు పాల్గొన్నారు.

గాడిద పాలకు భలే గిరాకీ

- లీటర్ ధర సుమారు రూ.పది వేలు
- పిల్లల దగ్గు, దమ్ము నివారణకు వినియోగం
- నాందేడ్ నుంచి వచ్చిన 10 కుటుంబాలు
- ఊరూరు తిరుగుతూ గాడిదపాల అమ్మకాలు
- షాద్‌నగర్ ప్రాంతంలో విక్రయిస్తున్న 10 కుటుంబాలు


గాడిద పాల విక్రయం కోసం ప్రచారం చేస్తున్న మహిళ

కొత్తూర్, అక్టోబరు 18(ఆంధ్రజ్యోతి): సాధారణంగా వర్షాకాలం, శీతాకాలంలో చిన్నపిల్లలు, వృద్ధుల్లో దగ్గు, జలుబు కనిపిస్తుంటాయి. వీటి నిర్మూలనకు మందులు వాడడం కంటే ఒకటి రెండు స్పూన్ల గాడిద పాలు తాగితే ఉపశమనంతో పాటు ఆ సీజన్‌వరకు ఆ వ్యాధులు దరిచేర వని చాలా మంది నమ్ముతుంటారు. ఇదే అదునుగా భావిస్తున్న గాడిదల యజమానులు వాటి పాలను మిల్లీలీటర్లలో విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. గాడిదతో వీధుల్లో తిరుగతూ మైక్ ద్వారా దగ్గు, జలుబు, నిమ్ము, గురక, పెద్దలకు దమ్ము, దగ్గు, నీరాసం వంటి వ్యాధులకు గాడిద పాలు ఎంతో భాగా పనిచేస్తాయని ప్రచారం చేస్తూ విక్రయిస్తున్నారు. రోజుకు 100 నుంచి 150మిలీల గాడిదపాలను విక్రయిస్తూ రూ.1,500 వరకు సంపాదిస్తున్నారు.

నాందేడ్ టూ షాద్‌నగర్

వర్షం కాలం వచ్చిదంటే చాలు మహారాష్ట్రలోని నాందేడ్ ప్రాంతానికి చెందిన పలు కుటుంబాలు గాడిదలను తీసుకుని రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో గాడిద పాలను విక్రయిస్తున్నారు. సుమారు 10 కుటుంబాలు 20 గాడిదలతో షాద్‌నగర్ ప్రాంతంలో తాత్కాలిక నివాసం ఏర్పరుచుకున్నారు. అక్కడి నుంచి ఒక్కొక్కరు ఒక్కో గ్రామంలో సంచరిస్తూ.. మైక్ ద్వారా గాడిద పాలతో దమ్ము, దగ్గు దరిచేరవంటూ ప్రచారం చేస్తూ విక్రయిస్తున్నారు. సుమారు 3మి.లీ నుంచి 5 మి.లీలను అవసరమైన వారికి విక్రయిస్తూ రూ.150 నుంచి రూ.200 వరకు తీసుకుంటున్నారు. ఈ లెక్కన ఒక్కొరు సుమారు పది నుంచి పదిహేను మందికి పాలను విక్రయిస్తూ రూ.1,500 నుంచి రూ.2 వేల వరకు సంపాదిస్తున్నారు.

ప్రజలు నమ్మకంతో కొంటారు



తాతాల కాలం నుంచి మేము గాడిద పాలు విక్రయిస్తున్నాం. మా ప్రాంతంలో గాడిద పాలను నమ్మకంతో కొని పిల్లలకు తాగిస్తారు. వర్షం కాలంలో ఇక్కడ వచ్చి చలి కాలం తర్వాత తిరిగి మా ఊరికి వెళ్లిపోతాం. ఇంటింటికి వెళ్లి అవసరమైన వారికి పాలు విక్రయిస్తాం. కల్తీ లేకుండా అప్పటిక ప్పుడు పాలు పితికి తాగిస్తాం. దగ్గు, జలుబు, నిమ్ము, గురకలతో బాధ పడుతున్న చిన్నారులకు గాడిద పాలు ఎంతో మేలు చేస్తాయి. దగ్గు, దమ్ము ఉన్న పెద్దలు కూడా గాడిద పాలను సేవిస్తారు. రోజుకు ఒక గాడిద ద్వారా రూ.15 వందల వరకు అదాయం వస్తుంది. - శేషమ్మ, గాడిద పాల విక్రయరాలు, నాందేడ్

డాక్టర్లు ఎప్పుడూ సూచించలేదు



గాడిద పాలకు మెడిసిన్‌గా ప్రభుత్వం నుంచి ఏటువంటి గుర్తింపు లేదు. గాడిద పాలు తాగడం వలన దగ్గు, దమ్ము తగ్గుతుందనేది కొంత మంది ప్రజల నమ్మకం. చిన్నారులకు గాడిద పాలు తాపించాలని డాక్టర్లు ఎప్పుడూ ఎవరికీ సలహాలు, సూచనలు చేయలేదు.

- డాక్టర్ హరికిషన్, కొత్తూర్ పీహెచ్‌సీ

విద్యావికాస్ సమితి ట్రస్టు భూములను కాపాడాలి

పోలీస్ రక్షణ కల్పించాలన్న ట్రస్టు చైర్‌పర్సన్ శశిప్రభ

తాండూరు, అక్టోబర్ 18 (ఆంధ్రజ్యోతి): తాండూరు విద్యా వికాస్ సమితి ట్రస్టుకు చెందిన 33 ఎకరాల ఆస్తులను కాపాడుకునే విషయంలో తనకు పోలీస్ రక్షణ కల్పించాలని మాజీ మంత్రి మాణిక్ రావు సతీమణి, ట్రస్టు చైర్‌పర్సన్ ప్రొఫెసర్ శశిప్రభ మాణిక్‌రావు కోరారు. ఆమె శుక్రవారం హైదరాబాద్‌లో డీజీపీని కలిసి భూమికి సంబంధించిన వివరాలను అందజేసి పోలీస్ రక్షణ ఇప్పించాలని కోరారు. అనంతరం ఆమె మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు. ట్రస్టు భూమి సుమారు రూ.250 కోట్ల విలువ ఉంటుందని, దాన్ని కాజేసేందుకు చాలా మంది ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. స్థానికంగా ఉండే కొంత మంది వ్యక్తులతో బెదిరింపులకు పాల్పడుతున్నట్లు వివరించారు. వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు. ఫిర్యాదు చేసిన వారిలో చైర్మన్‌తో పాటు రాష్ట్ర ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్ సమితి సభ్యులు చిన్నారెడ్డి , డీసీసీబీ మాజీ చైర్మన్ లక్ష్మారెడ్డి, న్యాయవాది రామకృష్ణ, సమితి మరో సభ్యులు రాఘవేందర్ ఉన్నారు. ఈ మేరకు స్పందించిన డీజీపీ విచారణ జరిపించాలని జిల్లా ఎస్పీని ఆదేశించారు.


విద్యార్థులతో కలిసి స్టెప్పులు వేస్తున్న కార్తీక్ ఆర్యన్

సినీహీరో కార్తీక్ ఆర్యన్ సందడి

విద్యార్థులతో కలిసి డ్యాన్స్

మేడ్చల్ టౌన్, అక్టోబరు 18(ఆంధ్రజ్యోతి): బాలీవుడ్ సినిమా భూల్ భులయ్యా-3 సినిమా ప్రమోషన్‌లో భాగంగా ఆ మూవీ హీరో కార్తీక్ ఆర్యన్ శుక్రవారం గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని డీఆర్ఎస్ ఇంటర్‌నేషనల్ పాఠశాలకు విచ్చేశారు. ఈ కార్యక్రమానికి ఆయనతో పాటు సినీ తార విద్యాబాలన్ రావాల్సి ఉండగా ఇతర కారణాలతో ఆమె హాజరు కాలేదు. ఈ సందర్భంగా హీరో కార్తీక్ అర్యన్ సినిమా బృందంతో కలిసి విద్యార్థులను ఉత్రూతలూగించించారు. అదే సమయంలో విద్యార్థులతో కలిసి డ్యాన్స్ చేశారు. విద్యార్థులకు తన ఆటోగ్రాఫ్‌తో ఉన్న టీషర్ట్‌లను అందజేశారు. అలాగే విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి అందరినీ అలరించారు. కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్ ఏడీ అగర్వాల్ తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్ప దీక్ష పవిత్రమైనది

చిలుకూరు నుంచి శబరిమలకు పాదయాత్ర


పాదయాత్రగా వెళ్తున్న అయ్యప్ప స్వాములు

మొయినాబాద్ రూరల్, అక్టోబరు18(ఆంధ్రజ్యోతి): కార్తీకమాసంలో అయప్ప దీక్ష తీసుకొని పాదయాత్రగా అయ్యప్పను దర్శించుకునేందుకు బయలుదేరడం ఎంతో మంచి శుభపరిణామమని చిలుకూరు బాలాజీ దేవాలయం ప్రధాన అర్చకులు సీఎస్ రంగరాజన్ అన్నారు. శబరిమలలోని స్వామి దర్శనానికి ఇక్కడి నుంచి కాలినడకన బయలుదేరడం ఎంతో సాహసంతో కూడిన పని అని అన్నారు. మండల పరిధిలోని చిలుకూరు బాలాజీ దేవాలయం నుంచి విజయభార్గవ రెడ్డి, కుమ్మరి శివశంకర్ అధ్వర్యంలో శ్రీ హనుమధ్వజ శబరిమల వరకు మహా పాద యాత్రను శుక్రవారం ప్రారంభించారు. ఈ యాత్రలో దాదాపు 21 మంది అయ్యప్ప స్వాములు ఉన్నారు. యాత్రను రంగరాజన్ ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రారంభించారు. పాదయాత్ర విజయవంతం పూర్తి చేసికొని రావాలని ఆయన ఆశీర్వదించారు. కార్యక్రమంలో కేశవ్‌గురు స్వామి, మాజీ ఎంపీటీసీ సహదేవ్ గౌడ్, భక్తులు ఉన్నారు.

వ్యాధులపై అవగాహన అవసరం

డీఎంహెచ్‌వో రఘునాథస్వామి


రోగులతో మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో రఘునాథస్వామి

మేడ్చల్ ప్రతినిధి, అక్టోబర్ 18(ఆంధ్రజ్యోతి): క్షయ, తదితర వ్యాధులపై అవగాహన కలిగి ఉండాలని, వాటిని నివారించడానికి ముందస్తు చర్యలు తీసుకోవచ్చునని జిల్లా వైద్యాధికారి రఘునాథ స్వామి తెలిపారు. శుక్రవారం ఆయన మల్కాజిగిరి జిల్లా ఆస్పత్రిలోని ప్యాలియేటీవ్ కేర్ విభాగాన్ని సందర్శించి రోగులతో మాట్లాడారు. ఈ సందర్భంగా వారికి పండ్లను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలు ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని కోరారు. అవగాహన కలిగిన తరం, దీర్ఘకాలిక వ్యాధుల పెరుగుతున్న తరంగాన్ని ఎదుర్కొవడానికి అవసరమని తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్లు కౌశిక్, మల్లీశ్వరీ, తదితరులు పాల్గొన్నారు.

యాచారం వాసికి అత్యున్నత పదవి

కాకతీయ విశ్వవిద్యాలయం వీసీగా ప్రతాప్‌రెడ్డి


కర్నాటి ప్రతాప్ రెడ్డి

యాచారం, అక్టోబరు 18(ఆంధ్రజ్యోతి): యాచారం పంచాయతీ పరిధిలోని గాండ్లగూడకు చెందిన కర్నాటి ప్రతాప్‌రెడ్డి అత్యున్నత పదవిని అలంకరించారు. ఆయన వరంగల్‌లోని కాకతీయ విశ్వవిద్యాలయం వైస్‌చాన్స్‌లర్‌గా నియమితులయ్యారు. ప్రతాప్‌రెడ్డి ఒకటి నుంచి ఏడో తరగతి వరకు యాచారం ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్నారు. 8 నుంచి 10వ తరగతి వరకు ఆయన అమ్మమ్మ గ్రామమైన మాడ్గులలో చదివారు. ఇంటర్మీడియట్ మలకపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో, డిగ్రీ, పీజీ ఉస్మానియ వి శ్వవిద్యాలయంలో పూర్తి చేశారు. చాలాకాలం ఉస్మానియా యూనివర్సిటీలో ప్రొఫెసర్‌గా పని చేశారు. ఆయన సేవలను గుర్తించిన ప్రభుత్వం కాకతీయ యూనివర్సిటీకి వీసీగా నియమించింది. ఆయన తరచూ యాచారం వచ్చి తన వ్యవసాయ పనులను పర్యవేక్షించి వెళ్తుంటారు.

3 కేజీల బంగారంతో పరారీ?

ఫైనాన్స్ సంస్థ మేనేజర్ పనేనని గుసగుసలు

వికారాబాద్, అక్టోబర్ 18 : వ్యక్తిగత అవసరాల కోసం ప్రజలు బంగారాన్ని ప్రైవేటు దుకాణాలు, బ్యాంకులు, బంగారం ఫైనాన్స్ సంస్థల్లో తాకట్టు పెడుతుంటారు. అయితే ఇక్కడ ఓ బంగారం ఫైనాన్స్ సంస్థ మేనేజర్ అందులో తాకట్టు పెట్టిన బంగారానికే ఎసరు పెట్టాడు. ఒకటి కాదు రెండు కాదు... ఏకంగా మూడు కిలోల బంగారాన్ని కాజేసిన సంఘటన వికారాబాద్ జిల్లా కేంద్రంలో చోటు చేసుకుంది. వికారాబాద్ పట్టణంలో ఓ ప్రధాన బంగారం ఫైనాన్స్ సంస్థలో వికారాబాద్ ప్రాంతానికి చెందిన కొందరూ వారి బంగారాన్ని తాకట్టు పెట్టారు. ఈ క్రమంలో రాజేందర్‌రెడ్డి అనే వ్యక్తి 7తులాల బంగారం తాకట్టు పెట్టి రూ. 3.30 లక్షలు తీసుకున్నాడు. ఆ డబ్బును చెల్లించేందుకు అక్కడకు వెళ్లగా రేపు రండి.. మాపు రండి అంటూ తిప్పడంతో పాటు సర్వర్ సమస్య ఉందని చెప్పి తప్పించుకునే ప్రయత్నం చేశాడు ఆ సంస్థ మేనేజరు. పొంతన లేని సమాధానాలు చెప్పడం, సిబ్బంది గుసగుసలాడుకోవడాన్ని గమనించి గట్టిగా నిలదీయడంతో సదరు బాధితుడికి అర్థమైంది. అయితే అందులో బ్యాంక్ మేనేజర్‌గా పని చేసిన పక్కా రాష్ట్రానికి చెందిన వ్యక్తి 60 ప్యాకెట్లు సుమారు 3 కిలోల బంగారం ఎత్తుకెళ్లినట్లుగా అక్కడి సిబ్బంది చెవులు కొరుక్కోవడం వినిపించింది. వినియోగదారులు, మీడియా ప్రతినిధులు సంస్థ దగ్గరికి వెళ్లగా లోపలికి అనుమతించకుండా తలుపులు మూసి వేశారు. ఆ సంస్థలో పనిచేసే వారు హుటాహుటిన సంస్థకు తాళం వేసి అక్కడి నుంచి వెళ్లిపోయారు. ఈ విషయమై వికారాబాద్ సీఐ భీమ్‌కుమార్‌ను వివరణ కోరగా అలాంటిదేమీ తమ దృష్టికి రాలేదని, ఎవరూ ఫిర్యాదు చేయలేదని చెప్పారు. అయితే పోలీసులు సదరు బ్యాంక్ వద్దకు వచ్చి వెళ్లారని బాధితులు చెప్పడం కొసమెరుపు.

ఆశలు రేపిన నైరుతి

(5వ పేజీ తరువాయి)

గత ఏడాది కంటే పెరిగినప్పటికీ లక్ష్యాలను మాత్రం దాట లేదు. ఈ సీజన్‌లో రైతులు వికారాబాద్ జిల్లాలో 92.83 శాతం, రంగారెడ్డి జిల్లాలో 82.23 శాతం, మేడ్చల్ జిల్లాలో 93.10 శాతం పంటలు సాగు చేశారు. గతేడాది కూడా వాతావరణ పరిస్థితులు అనుకూలిచడంతో పంటలు సాగు పెరిగింది. దీనికి అనుగుణంగా ఈ ఏడాది సాగు విస్తీర్ణం పెంచారు. అయితే ఈ పెంచిన లక్ష్యాల మేర పంటలు సాగు పెరగలేదు. కానీ గత ఏడాది కంటే 10శాతం అధికంగా సాగు చేశారు.

సాగులో సగం సన్నాలే..

ఉమ్మడి జిల్లాలో దాదాపు 30శాతం అధికంగా వరి సాగు చేయడం గమనార్హం. భారీ వర్షాలతో చెరువులు, కుంటలు నిండాయి. దీంతో మూడు జిల్లాల్లో సెప్టెంబరు నెలలో సగటుకు మించి రైతులు వరి సాగు చేశారు. సన్న రకం వరిని సాగు చేసే రైతులకు ప్రభుత్వం క్వింటాల్‌కు రూ.500లు బోనస్ ప్రకటించిన విషయం తెలిసిందే. దీంతో వరి సాగుపై మరికొందరు ఆసక్తి చూపారు. వరి సాగులో దాదాపు సగానికిపైగా సన్నాలు సాగు చేసినట్లు అధికారులు చెబుతున్నారు. సీజన్ ఆరంభంలో ఉమ్మడి జిల్లాలో పత్తి సాగు కూడా గణనీయంగా పెరుగుతుందని ఆశించినప్పటికీ ఒక వికారాబాద్ జిల్లాలో మాత్రమే సగటుకు మించి సాగు చేశారు. గత ఏడాదితో పోలిస్తే రంగారెడ్డి జిల్లాలో దాదాపు 50వేల ఎకరాల విస్తీర్ణంలో పత్తి సాగు తగ్గింది. దీనికి తోడు భారీ వర్షాలతో ఉమ్మడి జిల్లాలో దాదాపు 3వేల ఎకరాలకు పైగా పత్తి పంట వర్షాలకు దెబ్బతింది.

వానాకాలం సాగు విస్తీర్ణం(ఎకరాల్లో)

జిల్లా	సాధారణం	ప్రస్తుతం	శాతం
రంగారెడ్డి	3,96,899	326385	82.23
వికారాబాద్	5,77,508	536088	92.83
మేడ్చల్	23,026	21437	93.10

వానాకాలం వర్షపాతం(మి.మీలలో)

జిల్లా	సగటు	ఈ సీజన్‌లో	అధిక శాతం
రంగారెడ్డి	571.3	723.3	27
వికారాబాద్	665.2	903.4	36
మేడ్చల్	635.4	751	18

దిగుబడి పెరిగే అవకాశం

ప్రస్తుతం వాతావరణ పరిస్థితులు ఆశాజనకంగా ఉండడంతో పంట దిగుబడి గణనీయంగా పెరగవచ్చని అధికారులు అంచనా వేస్తున్నారు. భారీ వర్షాలకు కొన్ని చోట్ల పత్తి పంట దెబ్బతిన్నప్పటికీ ఎక్కువ చోట్ల బాగానే ఉంది. వికారాబాద్ జిల్లాలో దాదాపు 2.41లక్షల ఎకరాల విస్తీర్ణంలో రైతులు పత్తి పంట వేశారు. మార్కెట్‌లో మంచి ధర ఉండడంతో పాటు పరిస్థితులు ఆశాజనకంగా ఉండడంతో పత్తి వేసిన రైతులు సంతోషపడుతున్నారు. భూగర్భజలాలు పుష్కలంగా ఉండడంతో వరి దిగుబడి కూడా పెరిగే అవకాశం ఉంది. కంది, మొక్కజొన్న, జొన్న పంటల దిగుబడి కూడా పెరుగుతాయని అంచనా వేస్తున్నారు.

డిజిటల్ సర్వేకు ప్రతి ఒక్కరూ సహకరించాలి

వికారాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్


మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ సుధీర్

వికారాబాద్, అక్టోబర్ 18 (ఆంధ్రజ్యోతి) : కేంద్ర ప్రభుత్వం అమృత్ 2.0 కింద వికారాబాద్ మున్సిపాలిటీలో డ్రోన్ కెమెరాల సహాయంతో చేపట్టిన డిజిటల్ సర్వేకు కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు ప్రతీ ఒక్కరూ సహకరించాలని అదనపు కలెక్టర్ సుధీర్ కోరారు. శుక్రవారం మున్సిపాలిటీ కార్యాలయంలో డిజిటల్ సర్వే విషయంపై నిర్వహించిన అత్యవసర సమావేశనికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అందరూ అందించే సహకారంలో భవిష్యత్ తరాలకు మంచి భవిష్యత్తును ఇస్తుందన్నారు. మున్సిపల్ చైర్‌పర్సన్ మంజులరమేశ్ మాట్లాడుతూ మాస్టర్ ప్లాన్‌తో వికారాబాద్ బల్దియాలో ఎక్కడ ఏమేమి ఉన్నాయో మొత్తం డిజిటలైజ్ చేయడమే కాకుండా భవిష్యత్తు తరాలకు ఎలాంటి సమస్యలు లేకుండా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, ఇన్‌చార్జి కమిషనర్ రాకేశ్‌రెడ్డి, డీటీసీపీ అధికారులు, మునిసిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

సీపీఎం జిల్లా మహాసభల పోస్టర్ ఆవిష్కరణ



వికారాబాద్, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): సీపీఎం జిల్లా 3వ మహాసభలు ఈనెల 19, 20 తేదీల్లో తాండూరు పట్టణంలో నిర్వహిస్తున్నట్లు సీపీఎం జిల్లా కార్యదర్శి మహిపాల్ తెలిపారు. జిల్లా కేంద్రంలో శుక్రవారం మహాసభల పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ మహాసభలకు సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యులు జాన్‌వెస్లీ, రాష్ట్ర కమిటీ సభ్యులు ఆర్.వెంకటరాములు, జగదీశ్ పాల్గొంటారని తతెలిపారు. పార్టీ నేతలు, కార్యకర్తలు ప్రజా సంఘాల నాయకులు పెద్దఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు సతీష్, నాయకులు అక్బర్, నవీన్, యాదయ్య, జంగయ్య, దశరథ్, రవి, రాజు తదితరులు పాల్గొన్నారు.

సర్వేకు ససేమిరా..!

- డిజిటల్ పంట సర్వేకు చేయలేమంటున్న ఏఈఓలు
- ఒక్కరితో సాధ్యం కాదంటున్న వ్యవసాయ విస్తరణ అధికారులు
- ప్రభుత్వ ఆదేశాలు పాటించాలంటున్న ఉన్నతాధికారులు
- లేకపోతే చర్యలు తప్పవని హెచ్చరికలు



మేడ్చల్ ప్రతినిధి, అక్టోబర్ 18(ఆంధ్రజ్యోతి): జిల్లాలో డిజిటల్ పంట సర్వే చేపట్టేందుకు వ్యవసాయ విస్తరణాధికారులు(ఏఈఓలు) ససేమిరా అంటున్నారు. సర్వే తప్పనిసరిగా చేయాల్సిందిగా రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించినా ఏఈఓలు మాత్రం ముందుకు రావడం లేదు. ఇంత పెద్ద పని తమ ఒక్కరి వల్ల సాధ్యం కాదని మొండికేస్తున్నారు. దీన్ని తీవ్రంగా పరిగణించిన ప్రభుత్వం విధుల్లో పాల్గొనని ఏఈఓలందరికీ మెమోలు జారీ చేయాలని చూస్తున్నట్లు సమాచారం. అయినా స్పందించకపోతే నిబంధనల ప్రకారం ఒకటి, రెండు రోజుల్లో షోకాజ్ నోటీసులు జారీ చేసే అవకాశం ఉందని విశ్వసనీయ సమాచారం.

యాప్‌లోనే అటెండెన్స్..

గతంలో తమ హాజరు నమోదు చేసుకునేందుకు ఏఈవోలు రైతు వేదికలు లేదా క్లస్టర్లలోని కార్యాలయాలకు వెళ్లేవారు. డిజిటల్ క్రాప్ సర్వే అంశం తెరపైకి వచ్చిన తర్వాత ప్రభుత్వం ఈ విధానానికి స్వస్తి పలికింది. డిజిటల్ క్రాప్ సర్వే యాప్ డౌన్‌లోడ్ చేసుకుని ఆ లింక్ ద్వారా హాజరు వేసుకునే విధానాన్ని ప్రవేశపెట్టింది. పది రోజులుగా ఏఈఓలు సర్వేకు వ్యతిరేకంగా యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోకపోవడంతో ఆయా క్లస్టర్ల ద్వారా వాళ్లు విధుల్లో పాల్గొననట్లు పరిగణిస్తున్నారు. విధులకు హాజరై అన్ని పనులు చేస్తున్నా.. ఒక్క సర్వేలో పాల్గొనకుంటే విధులకు హాజరుకానట్లు ఎలా ఎలా పరిగణిస్తారని ఏఈఓలు ప్రశ్నిస్తున్నారు. డిజిటల్ క్రాప్ సర్వే యాప్‌ను వెంటనే డౌన్ లోడు చేసుకుని సర్వే మొదలు పెట్టాలని లేకపోతే ఉద్యోగాల నుంచి తొలగిస్తామని ప్రభుత్వం హెచ్చరిస్తున్నా ఏఈఓలు మాత్రం తమ ఇబ్బందులు తమకున్నాయని సర్వే తమ వల్ల కాదని మొండికేస్తున్నారు. దీంతో మొండికేస్తున్న వారిపై చర్యలు తీసుకునేందుకు ఉన్నతాధికారులు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది.

సర్వే చేయకపోతే చర్యలు



ఏఈఓలు డిజిటల్ పంట సర్వే చేయాల్సిందే. ఇబ్బందులు ఉన్నా ప్రభుత్వ ఆదేశాలు పాటించాల్సిందే. వారు వెంటనే సర్వేలో పాల్గొనాలని చెప్తున్నాం. ఒకటి, రెండు రోజుల్లో సర్వేలో పాల్గొనకపోతే చర్యలు తప్పవు. - కె.చంద్రకళ, జిల్లా వ్యవసాయాధికారిణి

ప్రజావాణి వల్లే భూమి పట్టా పాస్‌బుక్

సంతోషం వ్యక్తం చేసిన ఏదులాబాద్ మహిళ

బేగంపేట, అక్టోబరు18 (ఆంధ్రజ్యోతి): సీఎం రేవంత్‌రెడ్డి ప్రతిష్ఠాత్మకంగా ప్రజాభవన్‌లో ప్రారంభించిన ప్రజావాణి కార్యక్రమం వల్ల మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ఘట్‌కేసర్ మండలం ఏదులాబాద్ గ్రామానికి చెందిన ఓ కుటుంబానికి ఇటీవల భూమి పట్టాదారు పాసు పుస్తకం అందింది. దీంతో శుక్రవారం ప్రజాభవన్‌లో శుక్రవారం జరిగిన ప్రజావాణి కార్యక్రమానికి ఏదులాబాద్‌కు చెందిన వేణుగోపాలచారి, రుక్మిణి దంపతులు వచ్చి అధికారులను కలిసి అభినందనలు తెలిపారు. 2021 నుంచి మూడేళ్లుగా 16 గుంటల భూమి ధరణిలో నమోదు కాలేదని, దాంతో పట్టా పాస్‌బుక్ ఇవ్వలేదన్నారు. రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరిగి విసిగిపోయామని రుక్మిణి తెలిపారు. చివరగా న్యాయం కోసం ప్రజావాణిలో దరఖాస్తు చేసుకున్నామని, ప్రజావాణి ఇన్‌చార్జి డా. చిన్నారెడ్డి, ప్రత్యేక అధికారి దివ్య చొరవ చూపడంతో ఇటీవల పాస్ బుక్ వచ్చిందన్నారు. తమ సమస్యను పరిష్కరించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ఈ సందర్భంగా రుక్మిణి ధన్యవాదాలు తెలిపారు.

తాండూరు మహిళకు గ్లోబల్ అవార్డు

తాండూరు, అక్టోబరు 18(ఆంధ్రజ్యోతి): వ్యాపార రంగంలో పురుషులకు దీటుగా మేం ఏం తక్కువ కాదని మహిళలు నిరూపిస్తున్నారు. ఈక్రమంలోనే తాండూరుకు చెందిన ఉమాదేవి గ్లోబల్ ఇనిస్పిరేషన్ అవార్డు ఎంపికై ఆదర్శంగా నిలిచింది. తాండూరు పట్టణానికి చెందిన ఉమాదేవి జ్యూటీ పేరుతో వ్యాపార సంస్థను నిర్వహిస్తున్నారు. ఇందులో పర్యావరణానికి పెనుముప్పుగా మారిన ప్లాస్టిక్ కవర్లకు ప్రత్యామ్నాయంగా ఉపయోగించేందుకు జ్యూట్ బ్యాగులను తయారు చేస్తూ వ్యాపారంలో రాణిస్తున్నారు. నిత్యావసరాలు, శుభకార్యాలకు ఉపయోగించుకునేందుకు వీలుగా జ్యూట్ బ్యాగులను ఆకర్షణీయంగా తయారు చేసి మార్కెట్లో విక్రయిస్తున్నారు. అయితే ఢిల్లీలోని గ్లోబల్ ఉమెన్(జీడబ్ల్యూఐఏ) సంస్థ అధ్వర్యంలో నిర్వహిస్తున్న టాప్-100ఇనిస్పిరేషన్ అవార్డుకు ఉమాదేవి ఎంపికైంది. మహిళ తయారు చేస్తున్న జ్యూట్ బ్యాగుల తయారీని అభినందిస్తూ ఉమాదేవికి ఇనిస్పిరేషన్ అవార్డును ఆ సంస్థ ప్రతినిధులు శుక్రవారం అందజేశారు.


తప్పిపోయిన బాలుడిని తండ్రికి అప్పగిస్తున్న ట్రస్టు ప్రతినిధులు

మూడేళ్ల తర్వాత తల్లిదండ్రుల చెంతకు

తప్పిపోయిన బాలుడిని అప్పగించిన ఎస్‌కేసీవీ ట్రస్టు సభ్యులు

దోమ, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): మూడేళ్ల క్రితం తప్పిపోయిన బాలుడిని విజయవాడకు చెందిన ఎస్‌కేసీవీ చిల్డ్రన్స్ ట్రస్టు వారు అతని తల్లిదండ్రులకు అప్పగించారు. దోమ గ్రామానికి చెందిన బొక్క బాబు, యాదమ్మల కుమారుడు భరత్‌కుమార్ పదేళ్ల వయసులో తప్పిపోయాడు. తల్లిదండ్రుల మధ్య మనస్పర్థలు రావడంతో తల్లి వెంబడి భరత్‌కుమార్ హైదరాబాద్‌కు వెళ్లాడు. అక్కడ అతడు తప్పిపోయాడు. వారు నిరక్షరాస్యులు కావడంతో ఎలాంటి ఫిర్యాదు అందించలేదు. మూడేళ్ల క్రితం బాలుడు విజయవాడ రైల్వేస్టేషన్‌లో ఒంటరిగా కనిపించడంతో విజయవాడకు చెందిన ఎస్‌కేసీవీ సంస్థ ప్రతినిధులు ఆ బాలుడిని చేరదీశారు. కౌన్సెలింగ్ నిర్వహిస్తున్న క్రమంలో పిల్లలు తమ సొంత గ్రామం, తల్లిదండ్రుల పేర్లు తెలపడంతో వారి సొంత గ్రామానికి చేర్చి ప్రజాప్రతినిధులు, పోలీసుల ఆధ్వర్యంలో పిల్లలను అప్పజెబుతారు. ఈ క్రమంలో దోమ మండల కేంద్రానికి వచ్చిన ట్రస్టు ప్రతినిధులు శుక్రవారం భరత్ కుమార్‌ను తండ్రి బొక్క బాబుకు అప్పజెప్పారు. అదే విధంగా బాలుడిని ఏదైనా పాఠశాలలో చేర్పించాలని మాజీ సర్పంచ్ రాజిరెడ్డి కోరగా అందుకు వారు స్పందించి సంబంధిత అధికారుల ద్వారా రెసిడెన్షియల్ పాఠశాలలో తండ్రి అనుమతితో చేర్పిస్తామని సంస్థ ప్రతినిధులు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్‌ల సంఘం మండల మాజీ అధ్యక్షుడు రాజిరెడ్డి ట్రస్టు సభ్యులను అభినందించారు.

అభివృద్ధికి అందరూ సహకరించాలి

తాండూరు సబ్ కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్


రైతులతో మాట్లాడుతున్న ఉమాశంకర్ ప్రసాద్

బొంరాస్‌పేట్, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): అభివృద్ధికి అందరూ సహకరించాలని తాండూరుసబ్ కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్ కోరారు. శుక్రవారం దుద్యాల మండలంలోని పోలెపల్లిలో ఇండస్ట్రియల్ కారిడార్ కోసం భూసేకరణ నిమిత్తం రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ముందుకు వచ్చి తమ భూములను అప్పగిస్తే అభివృద్ధి సాధ్యం అవుతుందన్నారు. ఎకరాకు రూ.10లక్షలు, ఇంటి స్థలాలు కేటాయించడం జరుగుతుందని తెలిపారు. ఇంకా ఏవైనా అభ్యంతరాలు ఉంటే ప్రభుత్వానికి నివేదిస్తామన్నారు. పోలెపల్లి శివారులోని సర్వే నెం.67లో71ఎకరాల భూములకు సంబంధించి 35 మంది రైతులు కాస్తులో ఉన్నారు. అందులో ఇప్పటికే 15 మంది రైతులు ప్రభుత్వానికి భూములు అప్పగించినట్లు సమాచారం. కార్యక్రమంలో కడా ప్రత్యేకాధికారి వెంకట్‌రెడ్డి, దుద్యాల తహసీల్దార్ వెంకటేశ్ ప్రసాద్, కొడంగల్ తహసీల్దార్ విజయ్ కుమార్ పాల్గొన్నారు.

న్యూస్ బాక్స్

దశల వారీగా గ్రామాలకు బీటీ రోడ్లు



కండ్లపల్లిలో బీటీరోడ్డును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి

పూడూరు, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): గ్రామాలకు దశలవారీగా బీటీ రోడ్లు వేసేలా కృషి చేస్తానని డీసీసీ అధ్యక్షుడు, పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి అన్నారు. మండలంలోని కండ్ల పల్లిలో వేసిన బీటీ రోడ్డును శుక్రవారం ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లా డుతూ.. సీఎం రేవంత్‌రెడ్డితో మాట్లాడి వికారా బాద్ జిల్లా రూరల్ డెవలప్‌మెంట్ కేటగిరిలో చేర్చి అభివృద్ధికి కృషిచేసేలా చూస్తామన్నారు. ట్రిపుల్ ఆర్(ఆర్ఆర్ఆర్) పరిగి మీదుగా వెళ తుందన్నారు. అనంతరం నిజాంపేట్, మేడిప ల్లిలో కల్వర్టును ఎమ్మెల్యే ప్రారంభించారు.

కార్యకర్తల సంక్షేమమే బీఆర్ఎస్ ధ్యేయం



చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే మల్లారెడ్డి

ఘట్‌కేసర్, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): దేశంలో ఎక్కడా లేనివిధంగా బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలను గుర్తించి వారి సంక్షేమానికి పాటు పడుతోందని మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి అన్నారు. ఘట్‌కేసర్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన డ్యాగాల రమేష్ సతీమణి రజితకు రూ.2లక్షల బీఆర్ఎస్ పార్టీ ప్రమాద బీమా చెక్కును ఎమ్మెల్యే అందజేశారు. ఈ కార్యక్రమంలో ఘట్ కేసర్ మున్సిపాలిటీ బీఆర్ఎస్ నాయకులు, కార్య కర్తలు పాల్గొన్నారు.

నిండుకున్న బల్దియా ఖజానా

● తాండూరు మున్సిపాలిటీ నిధులు దుబారా! ● వేతనాలు, డిజిల్, సీసీ చార్జీలకూ కష్టమే



తాండూరు మున్సిపల్ కార్యాలయం

తాండూరు, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): తాండూరు మున్సిపాలిటీ ఖజనా నిండుకుంది. ఎనిమిది నెలల కిందట దాదాపు రూ.30కోట్ల బడ్జెట్ ఉన్న ఈ మున్సిపా లిటీలో ప్రస్తుతం రూ.3కోట్లకు తగ్గింది. వచ్చేనెలలో వేత నాలు, డీజిల్, సీసీ చార్జీలు చెల్లింపులకూ కష్టమేనని తెలుస్తోంది. దీనికి కారణం బల్దియా నిధులు దుబారా చేశారనే ఆరోపణలు ఉన్నాయి. అభివృద్ధి సాకుతో ఇష్టా నుసారంగా నిధులు ఖర్చు చేసినట్లు ఆరోపణలు వినిపి స్తున్నాయి. అయితే కోట్ల నిధులు ఖర్చవుతున్నా అభి వృద్ధి మాత్రం ఎక్కడా కనిపించడంలేదని, అలాంట ప్పుడు నిధులు ఏమయ్యాయనే చర్చకు దారితీస్తోంది. వివరాల్లోకి వెళ్తే.. తాండూరు మున్సిపాలిటీలో సాధారణ నిధులు (జనరల్ ఫండ్) రూ.50వేలు, 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.3కోట్లు, బిల్డింగ్ పర్మీషన్ ఫీజు రూ.3లక్షలు, రేడ్ అన్‌ట్రేడ్ రూ.3లక్షల వరకు మాత్రమే నిధులు ఉన్నట్లు సమాచారం. వచ్చే నిధులు కష్టమేనని అకౌంట్ అధికారులు పేర్కొంటున్నారు. రూ.30కోట్ల బడ్జెట్ ఉన్న ఈ మున్సిపాలిటీ నిధులు రూ.3కోట్ల నిధు లకు తగ్గడంతో చెల్లింపులు ఎలా అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

ఖర్చులు ఎలా..

తాండూరు మున్సిపాలిటీలో ప్రస్తుతం ఉన్న నిధు లతో నిర్వహణ కష్టమేనని అధికారులు చెబుతున్నారు. ఎంత లేదన్నా నిర్వహణ ఖర్చు నెలకు రూ.కోటి వరకు అవసరం అవుతుంది. ప్రతీనెల సిబ్బంది, కార్మికుల వేత నాలకు రూ.50లక్షలకు పైగా ఖర్చవుతుంది. డీజిల్‌కు సుమారు రూ.2లక్షలు, గ్రీస్ చార్జీలు నెలకు రూ.20లక్షల వరకు ఉంటుంది. నిర్వహణ ఖర్చులు ఎలా అన్నది ప్రస్తుతం అధికారుల ముందున్న ప్రశ్న. ఈ నిధులు ఎలాగైనా సమకూర్చుకోవాలని, లేదంటే ఇబ్బందులు తప్పవు. గడిచిన ఆరునెలల్లో పైపులైన్ల నిర్వహణ పేరిట ట్రాక్టర్, ఆటోల మరమ్మతుల పేరిట మురుగు కాల్వల నిర్వాహణ పేరిట నిధులు ఖర్చుచేశారు. సమగ్ర విచా రణ జరిగితే నిధుల వ్యయానికి బయటపడే అవకాశం ఉంది. రెండేళ్ల క్రితం పాలకమండలి సభ్యులు తీర్మానం అప్పటి ఎమ్మెల్యే ఆదేశానుసారం తాండూరు మున్సిపా లిటీలో మురుగుకాల్వలు, కాల్వర్టులు నిర్మాణ పనులు చేసిన కాంట్రాక్టర్లు అయోమయంలో పడ్డారు. 72పను లకు సంబంధించి తాండూరు మున్సిపాలిటీలో కాంట్రా క్టర్లకు బిల్లులు చెల్లించాల్సి ఉండగా ప్రసుత్తం బిల్లులు చె ల్లించలేని పరిస్థితిలో ఉన్నారు.

పేదలకు అండగా సీఎంఆర్ఎఫ్



సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేస్తున్న కడా ప్రత్యేకాధికారి వెంకట్‌రెడ్డి

బొంరాస్ పేట్, అక్టోబరు 18 (ఆంధ్ర జ్యోతి): పేదలకు సీఎం సహాయనిధి అండగా నిలుస్తోందని కడా ప్రత్యేకాధికారి వెంకట్‌రెడ్డి తెలిపారు. తుంకిమెట్ల గ్రామానికి చెందిన జయమ్మ భర్త కృష్ణ ఇటీవల హైదరాబాద్‌లో అనారోగ్యం బారిన పడి శుక్రవారం ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందాడు. ప్రభుత్వం ద్వారా మంజూరైన రూ.లక్ష చెక్కును కొడంగల్‌లోని కడా కార్యాల యంలో మృతుడి భార్య జయమ్మకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రాంచంద్రారెడ్డి, మల్లికార్జున్, బాల్‌రాజ్, భీమయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

పర్వత్‌పల్లి పాఠశాలకు ఉపాధ్యాయుడి నియామకం

బషీరాబాద్, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పర్వత్ పల్లి ఎంపీపీఎస్ పాఠశాలకు ఉపాధ్యాయుడిని నియమించడంతో శుక్రవారం విధుల్లో చేరారు. ఉపాధ్యాయుల కోసం స్థానిక పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులు గురువారం పాఠశాలకు తాళం వేసి ఆందోళ నకు దిగిన విషయం తెలిసిందే. ఈక్రమంలో ఆశాఖ ఉన్నతాధికారులు స్పందించి ఒక ఉపాధ్యాయుడిని ఇక్కడి పాఠశాలకు పంపించారు. దీంతో మా ఊరి పాఠశాలలో ఉపాధ్యాయుల సమస్య తీరినట్లేనని విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు హర్షం వ్యక్తంచేశారు.

చెకుముకి సైన్స్ సంబరాల పోస్టర్ ఆవిష్కరణ



విజ్ఞాన వేదిక చకముకి పోస్టర్ ఆవిష్కరిస్తున్న అదనపు కలెక్టర్ రాధిక గుప్తా

మేడ్చల్, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): జిల్లాలోని పాఠశాలల్లో నవంబరు 7న జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించే చెకుముకి-2024 సైన్స్ సంబురాల వాల్ పోస్టర్లను శుక్రవారం మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ రాధిక గుప్తా తన చాంబర్‌లో ఆవిష్కరించారు. మండల స్థాయి నుంచి జిల్లా, రాష్ట్ర స్థాయి వరకు నిర్వహించే ఈ కార్యక్రమంలో విద్యార్థులు అత్యధికంగా పాల్గొనే విధంగా చర్యలు తీసుకోవాలని మండల విద్యాధికారులకు అదనపు కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి విజయ కుమారి, జనవిజ్ఞాన వేదిక పూర్వ రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ బీఎస్.రెడ్డి, రాష్ట్ర నాయకులు ఎం.శ్రీనివాస్, జెస్సీరామ్, మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

రామలింగేశ్వర స్వామిని దర్శించుకున్న మహిళా అఘోరా



కీసరగుట్టలో మహిళా అఘోరాకు ఆశీర్వచనం చేస్తున్న అర్చకులు

కీసర, అక్టోబరు 18(ఆంధ్రజ్యోతి): కీసరగుట్ట శ్రీ రామలింగేశ్వర స్వామిని ఓ మహిళా అఘోరా దర్శించుకున్నారు. మంచిర్యాలకు చెందిన మహిళా అఘోరా శుక్రవారం సాయంత్రం తన సొంత కారులో వచ్చి స్వామివారికి అభిషేకం చేశారు. అనంతరం ఆలయ అర్చకులు ఆమెకు స్వామివారి తీర్థ ప్రసాదాలు, ఆశీర్వచనాలు అందజేశారు. అనంతరం ఆమె శ్రీ ఆంజనేయస్వామిని దర్శించుకొని, తామర కొలనును సందర్శించి అక్కడి నుంచి వెళ్లారు. కాగా ఆమె సొంత కారులో స్వయంగా డ్రైవింగ్ చేస్తూ రావడం, కారులో పుర్రెలు ఉండటం, ఆమె వేషధారణ చూసి స్థానికులు ఆశ్చర్యానికి గురయ్యారు.

క్రైం కార్నర్

లక్షల్లో ముంచి పరారైన కిరాణ దుకాణ యజమాని



నవాబుపేట: మండల కేంద్రంలో మూసిఉన్న హనుమాన్ కిరాణ దుకాణం

నవాబుపేట, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): రాజస్థాన్‌కు చెందిన ఓవ్యక్తి కిరాణ దుకాణం నిర్వహిస్తూ కొందరి వద్ద లక్షల్లో అప్పులు చేసి పరార య్యాడు. వివరా ల్లోకి వెళ్తే.. రాజస్థాన్‌కు చెందిన యజమాని రామ్ అనేవ్యక్తి ఆరు సంవత్సరాలుగా మండల కేంద్రంలో హనుమాన్ కిరాణ అండ్ జనరల్ స్టోర్ నిర్వహిస్తున్నాడు. కొందరిని మచ్చిక చేసు కొని రూ.50లక్షలకు పైగా అప్పులు చేశాడు. మరికొందరి బంగారం, నగలు తాకట్టు పెట్టుకుని రాత్రికి రాత్రే పారిపో యాడు. కొందరూ రాజస్థాన్‌కు చెందిన వారు బతుకు దెరువు కోసం ఇక్కడికి వచ్చి వ్యాపారాలు కొనసాగిస్తున్నారని, వారిపై పోలీసులు నిఘా పెట్టాల్సిన అవసరం ఉందని స్థానికులు కోరు తున్నారు. ఇప్పటికైనా పోలీసులు స్పందించి పారిపోయిన రామ్ అనే వ్యక్తిని పట్టుకొని తమ డబ్బులు ఇప్పించాలని కోరారు.

రోడ్డు ప్రమాదంలో సీనియర్ జర్నలిస్టు మృతి



రాములుగౌడ్

కులకచర్ల, అక్టోబరు 18 (ఆంధ్ర జ్యోతి): మండలంలోని తిరుమలా పూర్ గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. గురువారం రాత్రి హైదరాబాద్ లంగర్‌హౌస్‌లో జరిగిన రోడ్డు ప్రమాదంలో సీనియర్ జర్న లిస్టు, తిరుమలాపూర్ గ్రామవాసి ప్రజా టైమ్స్ పత్రిక సంపాదకుడు పోగుల రాములుగౌడ్ మృతిచెందారు. గత 15 సంవత్సరాలుగా హైదరాబాద్‌లో స్థిరపడిన ఆయన ప్రజాటైమ్స్ పత్రిక సంపాదకుడిగా కొనసాగుతున్నారు. లంగర్ హౌస్‌లో రోడ్డు దాటుతుండగా టిప్పర్ ఢీకొట్టగా మృతి చెందారు. శుక్రవారం ఉస్మానియా ఆస్పత్రిలో పోస్టుమార్టం నిర్వ హించి మృతదేహాన్ని తిరుమలాపూర్ గ్రామానికి తీసుకొచ్చారు. శనివారం గ్రామంలో అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు కుటుంబసభ్యులు తెలిపారు. రాములుగౌడ్ మృతిపట్ల పలువురు జర్నలిస్టులు, రాజకీయ నాయకులు సంతాపం తెలిపారు.

పోగొట్టుకున్న సెల్‌ఫోన్ అప్పగింత



బాధితుడికి సెల్‌ఫోన్‌ను అప్పగిస్తున్న ఎస్ఐ

పెద్దేముల్, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): ఓవ్యక్తి తనఫోన్‌ను పోగొ ట్టుకోగా పోలీసులు అతడి సెల్‌ఫోన్‌ను గుర్తించి అప్పగించారు. దోమ మండలం కిష్టాపూర్ గ్రామానికి చెందిన రత్నయ్య తన మొబైల్‌ఫో న్‌ను పెద్దేముల్ మండలం మంబాపూర్ గ్రామ సమీపంలో పోగొట్టుకున్నారు. ఫోన్‌పడిపోయిన విషయం తెలుసుకుని అంతావెతికి చివరకు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు సీఈఐఆర్ యాప్ ద్వారా ఫోన్ కనుగొన్నారు. ఆ ఫోన్‌ను తెప్పించి పోగొట్టుకున్న రత్నయ్యకు అప్పగించారు.

మహిళలు ఆర్థికంగా ఎదగాలి



సమావేశంలో మట్లాడుతున్న తహసీల్దార్ వెంకటేష్

బషీరాబాద్, అక్టోబరు 18(ఆంధ్రజ్యోతి): మహిళలు స్వయంకృషితో ఆర్థికంగా ఎదగాలని బషీరాబాద్ తహసీల్దార్ వెంకటేష్ అన్నారు. బషీరా బాద్‌లోని మండల మహిళా సమాఖ్య భవనంలో ఐకేపీ ఏపీఎం పద్మా రావు ఆధ్వర్యంలో శుక్రవారం సర్వసభ్య సమావేశం నిర్వహించగా తహ సీల్దార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మండల మహిళ సమాఖ్య 16వ వార్షిక మహాసభలో వార్షిక బడ్జెట్, ప్రగతి నివేది కను చదివి వినిపించారు. ఈ ఏడాది ఐకేపీ ద్వారా రూ.34కోట్ల 48లక్షల బ్యాంకు రుణాలు లక్ష్యం కాగా ఇప్పటికే రూ.25 కోట్ల వరకు రుణాలు మహిళా సంఘాలకు ఇప్పించినట్లు ఐకేపీ ఏపీఎం పద్మారావు వివరిం చారు. ఈ సమావేశంలో ఎంపీడీవో కార్యాలయం సూపరిటెండెంట్ విజయకుమారి, మహిళా సమాఖ్య మండల అధ్యక్షురాలు మంగమ్మ, ఉపాధ్యక్షురాలు భానుప్రియ, కార్యదర్శి సావిత్రమ్మ, సహాయక కార్యదర్శి నాగమ్మ, కోశాధికారి రిహానాబేగం, సీసీలు రాములు, భీమ్యానాయక్, హంపయ్య, తదితరులు పాల్గొన్నారు.

రుణమాఫీపై అపోహలొద్దు

(5వ పేజీ తరువాయి)

చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు. ప్రసాద్ కుమార్ గతంలో నిర్వర్తించిన చేనేత, జౌళి శాఖ ప్రస్తుతం తన వద్దనే ఉందని, ఏమైనా సలహాలు సూచనలు కావాలనుకుంటే స్పీకర్‌ను అడిగి తీసుకుం టామని ఆయన తెలిపారు.

మహాలక్ష్మి అమలుకు కసరత్తు: స్పీకర్

ప్రతీ ఇంటికి ఆరు గ్యారెంటీలు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుం టోందని స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ అన్నారు. మహాలక్ష్మీ పథకం కింద మహిళలకు రూ.2500 అందించేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తున్నదని చెప్పారు. కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వచ్చిన పది నెలల్లోనే ఇచ్చిన హామీలను అమలు చేయడం జరిగిందన్నారు. నూతన పాలకవర్గ సభ్యులు మార్కెట్ అభివృద్ధికి కృషి చేయాలని ఆయన సూచించారు.

తక్కువ సమయంలోనే అమలు : శాసన మండల చీఫ్‌విప్

తక్కువ కాలంలో సీఎం రేవంత్‌రెడ్డి సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని శాసనమం డలి చీఫ్ వీప్ డాక్టర్ పట్నం మహేందర్‌రెడ్డి అన్నారు. దేశంలోనే తెలంగాణను ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎమ్మె ల్యేలు రామ్మోహన్‌రెడ్డి, మనోహర్‌రెడ్డి, కలెక్టర్ ప్రతీక్‌జైన్, ఎస్పీ నారా యణరెడ్డి, గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ కొండల్‌రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు, సొసైటీ చైర్మన్ ప్రవీణ్‌రెడ్డి, కృష్ణారెడ్డి, సుభాష్‌యాదవ్, రాములు యాదవ్, రామేశ్వర్, రవీందర్, ఉప్పరి నాగేశ్, సురేశ్ పాల్గొ న్నారు.

బీసీ కళాశాల వసతి గృహం ప్రారంభించిన స్పీకర్

పేద ప్రజలు ఉన్నత చదువులు చదివేందుకు రాష్ట్ర ప్రభుత్వం కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తుందని అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కు మార్ అన్నారు. శుక్రవారం మర్పల్లి మండల కేంద్రంలో బీసీ కళాశాల వసతి గృహాన్ని ఆయన ప్రారంభించారు. మండల కేంద్రంలో బీసీ కళా శాల వసతి గృహంతో పాటు జూనియర్, ఐటీఐ కళాశాలలు, మోడల్ స్కూళ్లు ఉన్నాయన్నారు. ఎంతో మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తుం డటంతో వసతి గృహాన్ని ప్రారంభించినట్లు ఆయన తెలిపారు.

మర్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్‌గా మహేందర్‌రెడ్డి

మర్పల్లి మార్కెట్ కమిటీ నూతన చైర్మన్‌గా మహేందర్‌రెడ్డి, వైస్ చైర్మ న్‌గా మల్లేశ్‌యాదవ్‌తో పాటు పలువురు డైరెక్టర్లుగా ప్రమాణస్వీకారం చేశారు. జిల్లా మార్కెటింగ్ అసిస్టెంట్ డైరెక్టర్ ఆధ్వర్యంలో పాలకవర్గం సభ్యులు శుక్రవారం ప్రమాణస్వీకారం చేశారు.



ప్రమాణస్వీకారం చేస్తున్న మర్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ మహేందర్‌రెడ్డి, పాలకవర్గ సభ్యులు

ఉపాధ్యాయులను సర్దుబాటు చేయాలి



ఎంఈవోకు వినతి పత్రం ఇస్తున్న గోపాల్

బొంరాస్‌పేట్, అక్టోబరు 18 (ఆంధ్ర జ్యోతి): డీఎస్సీ 2024 ద్వారా నియామ కమైన ఉపాధ్యాయులతోపాటు అద నంగా పాఠశాలల్లో పనిచేస్తున్న విద్య అకాడమిక్ ఇన్‌స్ట్రక్టర్లను మండలంలోని వివిధ ప్రాథమిక పాఠశాలలకు సర్దు బాటు చేయాలని యూటీఎఫ్ మండల అధ్యక్ష, కార్యదర్శులు గౌరారం గోపాల్, నరేందర్‌గౌడ్ కోరారు. మండల విద్యాధికారి నేనావత్ హరి లాల్‌కు శుక్రవారం వారు వినతిపత్రం అందజేశారు. వడిచర్ల, బురాన్‌పూర్, ఎన్మెపల్లి, కొత్తూర్, నాందర్‌పూర్, ఏర్పుమళ్ల తదితర పాఠశాలలకు విద్యా ర్థుల సంఖ్యకు అనుగుణంగా ఉపాధ్యా యులను నియమించాలన్నారు.

ఎంఈవోకు సన్మానం

బొంరాస్‌పేట్, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): బొంరాస్‌పేట్ ఎంఈవోగా నూత నంగా బాధ్యతలు చేపట్టిన నేనావత్ హరిలాల్‌ను లంబాడ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు సూర్యనాయక్ ఆధ్వర్యంలో శుక్రవారం శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎల్‌హెచ్‌పీఎస్ నాయకులు లక్ష్మణ్‌నాయక్, హీర్యానాయక్, శివనాయక్, శంకర్‌నాయక్, నెహ్రూనాయక్ పాల్గొన్నారు.

విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేత

బొంరాస్‌పేట్, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): యూత్‌ఫర్‌సేవా సహకారంతో టీపీవీ రాష్ట్ర కార్యదర్శి రవీందర్‌గౌడ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు స్టడీమెటీరియల్ అందజేశారు. దుద్యాల జడ్పీహెచ్ఎస్‌లో శుక్రవారం 8వ తరగతి చదువుతున్న 16మంది విద్యార్థులు నమోదు చేసుకోగా 10మందికి నేషనల్ మెరిట్ కం స్కాల ర్‌షిప్ టెస్టు కోసం స్టడీ మెటీరియల్‌ను అందించారు. 11 సంవత్సరాలుగా విద్యా ర్థులకు స్టడీ మెటీరియల్‌ను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో విజయరామారావు, ఉపాధ్యాయులు మల్లప్ప, సుధాకర్‌రావు, రాములు, రవినాయక్, శ్రీనివాస్, ముకుందరెడ్డి, రమేశ్, సాలిబాయి, మాధవి, నవీన, యూటీఎఫ్ నాయకులు మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఉపకరణాలు పంపిణీ

పరిగి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియేట్ 1996-98 బ్యాచ్‌కు చెందిన పూర్వవిద్యార్థులు పాఠశాల విద్యార్థులకు ఉపకరణాలు పంపిణీ చేశారు. మండలంలోని నాగిరెడ్డిపల్లి పాఠశాలలో విద్యార్థులకు శుక్రవారం వాట ర్‌బాటిళ్లు, పెన్నులు, నోట్‌బుక్‌లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో హరిలాల్, చౌదర్‌పల్లి జీహెచ్ఎం రవీందర్‌గౌడ్, హెచ్ఎం సాయిలయ్య, పూర్వ విద్యార్థులు వెంకటేశ్‌గౌడ్, మోయిజ్‌ఖాన్, కృష్ణ, సతీశ్, అంజిలయ్య పాల్గొన్నారు.



లైట్లు ఏర్పాటు చేస్తున్న మున్సిపల్ సిబ్బంది

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

వీధి దీపాలు ఏర్పాటు

తాండూరు, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): 'అంధకారంలో కాలనీలు'అనే శీర్షికతో ఆంధ్రజ్యో తిలో గురువారం ప్రచురితమైన కథనానికి తాండూరు మున్సిపల్ అధికారులు స్పందించారు. మున్సిపల్ ఎలక్ట్రికల్ ఇన్‌చార్జి రాజు ఆధ్వర్యంలో పలు ప్రాంతాల్లో శుక్రవారం లైట్లను అమర్చారు. మున్సిఫ్ కోర్టు నుంచి జిల్లా ఆస్పత్రి మీదుగా, శాంతి మహల్ చౌరస్తా వరకు ఎల్ఈడీ లైట్లను అమర్చారు. పాత తాండూరుగడి, సాయిపూర్ తదితర ప్రాంతాల్లో విద్యుత్ స్తంభాలపై లైట్ల మరమ్మతులు చేపట్టారు.

సీఐటీయూలో చేరిక



సీఐటీయూలో చేరుతున్న ఆర్పీలు

మేడ్చల్, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): జిల్లాలోని జవహర్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలో పనిచేసే ఆర్పీలు శుక్రవారం సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఎర్ర అశోక్ ఆధ్వర్యంలో సీఐటీయూలో చేరారు. జిల్లాలో సేవలు అందిస్తున్న ఆర్పీలకు కనీస వేతనాలు చెల్లించకపోవటంతో వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఈ సందర్భంగా అశోక్ తెలిపారు. సీఐటీయూ జిల్లాలోని ఆర్పీలకు అండగా నిలుస్తుందన్నారు. కార్యక్రమంలో ఆర్పీల రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఎన్. బాలమణి, తదితరులు పాల్గొన్నారు.

గురుకులంలో ఖాళీ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

కొడంగల్/కొండంగల్ రూరల్, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): కొడంగల్ మున్సిపల్ పరిధిలోని పాతకొడంగల్‌లో ఉన్న గిరిజన గురుకుల పాఠశాలలో ఖాళీగా ఉన్న పోస్టులకు దరఖాస్తులు చేసుకోవాలని ప్రిన్సిపాల్ శ్రీనివాసులు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. పీజీటీ- మ్యాథ్స్ , పీజీటీ- బయెసైన్స్ , పీజీటీ-సోషల్, టీజీటీ ఇంగ్లీష్, జేఎల్ ఇంగ్లీష్ ఒక్కో పోస్టు ఖాళీగా ఉన్నాయ న్నారు. అర్హత గలిగిన అభ్యర్థులు ఈనెల 19వ తేదివరకు దర ఖాస్తులు చేసుకోవాలని తెలిపారు. అభ్యర్థులకు 21వ తేదీన ప్రధాన కార్యాలయం మానసహిల్స్, రాజేంద్రనగర్‌లో డెమో, ఇంటర్వ్యూ ఉంటుందని తెలిపారు. అభ్యర్థులు ఆయా సబ్జెక్టుల్లో పీజీ, బీఎడ్ పూర్తి చేసి ఉండాలన్నారు.

వ్యవసాయ బోరుబావులకు విద్యుత్ అంతరాయం

తాండూరు రూరల్, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): గోనూరు గ్రామ శివారులోని బోరుబావులకు నాలుగు రోజులుగా విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారు. కాశీంపూర్ గ్రామ శివారులోని 33/11కేవీ సబ్‌స్టేషన్ ద్వారా నాలుగు రోజులుగా విద్యుత్‌సరఫరా నిలిచిపోవడంతో వరిపొలాలు నీళ్లలేక పంట ఎదుగుదల సమయంలో నీరందిం చకపోతే పంట దెబ్బతినే అవకాశం ఉందని రైతులు పేర్కొంటు న్నారు. లైన్‌మన్ రాములు, హెల్పర్ సతీష్‌రెడ్డికి విన్నవించినా పట్టించుకోవడం లేదని రైతు గోవింద్ వాపోయాడు. ఇప్పటికైనా విద్యుత్ అధికారులు స్పందించి కాశీంపూర్ విద్యుత్ సబ్‌స్టేషన్ ద్వారా 3-ఫేజ్ విద్యుత్ అందించాలని రైతులు కోరుతున్నారు.

కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలి

» పౌరసరఫరాల శాఖ డీఎం సుగుణబాయి



ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న డీఎం సుగుణబాయి

ఘట్‌కేసర్ రూరల్, అక్టోబరు 18(ఆంధ్ర జ్యోతి) : రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లోనే విక్ర యించాలని పౌరసరఫరాలశాఖ డీఎం సుగుణబాయి తెలిపారు. ఎదులాబాద్‌లో శుక్రవారం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆమె ప్రారంభించి మాట్లాడారు. రైతులు పండించిన ప్రతీ ధాన్యం గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందన్నారు. ఏ గ్రేడ్‌కు రూ. 2320, కామన్ రకానికి రూ.2300 ధర చెల్లిస్తుందని, రైతులు దళారులను ఆశ్రయించి మోసపోవద్దని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో మౌలికసదుపా యాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. రవాణ, హమాలీలు, గోనె సంచుల కొరత రాకుండా చూడాలని రైతులు డీఎం దృష్టికి తీసుకొచ్చారు. కార్యక్రమంలో ఏడీఏ వెంకట్రామిరెడ్డి, ఏవో బాసిత్, వెంకట్‌రెడ్డి, సింగిరెడ్డి రామిరెడ్డి, అనంతరెడ్డి, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

వర్షాలకు దెబ్బతిన్న పంటలకు పరిహారం చెల్లించాలి

ధారూరు, అక్టోబరు 18(ఆంధ్రజ్యోతి): మండల పరిధిలో గత 20రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు దెబ్బతిన్న పంటలకు పరిహారం చెల్లించాలని మాజీ వైస్ ఎంపీపీ వి.మల్లికార్జున్ ప్రభుత్వాన్ని కోరారు. నాగసమందర్, అల్లాపూర్, బూర్గుగడ్డతండా తది తర గ్రామాలలో ఇటీవల కురిసిన వర్షాలకు పత్తి, కంది, పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయని ఆయన తెలిపారు. వరదలతో పత్తి మొక్కలు ఎర్రబారి కాయలు కుళ్లిపోయాయని, కంది పంట వరద నీటిలో మునిగి మొక్కలు ఎండిపోతున్నాయని ఆయన చెప్పారు. వర్షాలకు పాడైన పంటలను వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి పంట నష్టంను అంచనావేయాలని ఆయన జిల్లా వ్యవసాయ అధికారిని కోరారు.

పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలి

బషీరాబాద్, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని గ్రామప్రత్యేకాధికారి, తహసీల్దార్ వై.వెంకటేష్ కార్యదర్శికి సూచించారు. అల్లాపూర్ గ్రామ పంచాయతీని శుక్రవారం సందర్శించిన ఆయన గ్రామంలోని పలు వార్డుల్లో పర్యటించి మురు గుకాల్వలు, అంతర్గత రోడ్లను పరిశీలించారు. అనంతరం పంచాయతీ వద్దకు చేరుకుని కార్యద ర్శితో పలు అంశాలపై చర్చించారు.

సంక్షిప్తంగా..

● **దోమ:** మండలంలోని కిష్టాపూర్‌లో మాజీ జడ్పీటీసీ నాగిరెడ్డి శుక్రవారం నిర్వహిం చిన భూలక్ష్మమ్మ పూజా కార్యక్రమాల్లో పరిగి మాజీ ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి పాల్గొ న్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీక రించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ జడ్పీటీసీలు, సర్పంచుల సంఘం మండల మాజీ అధ్యక్షుడు రాజీరెడ్డి, మాజీ వైస్‌ఎంపీపీ మల్లేశం, గోపాల్‌గౌడ్, కృష్ణా రెడ్డి, నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

● **బషీరాబాద్:** బషీరాబాద్-తాండూరు ప్రధాన ఆర్‌అండ్‌బీ రోడ్డులో ఇరువై పులాముళ్లపొదాలు, పిచ్చిమొక్కలతో వచ్చీపోయే వాహనాలు కనిపించక తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. దీంతో శుక్రవారం స్థానిక పంచాయతీ కార్యదర్శి జయకార్, సిబ్బంది నర్సింహులు పంచా యతీ ట్రాక్టర్‌తో దగ్గరుండి ముళ్లపొదాల తొలగింపు పనులు చేపట్టారు. దీంతో వాహనదారులు హర్షం వ్యక్తం చేశారు.

● **పెద్దేముల్:** మండలంలోని మంబాపూర్ గ్రామానికి చెందిన ఈడిగి నర్సింహులు అనారో గ్యంతో గురువారం మృతిచెందాడు. విషయం తెలుసుకున్న కోట్‌పల్లి వ్యవ సాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నారా యణరెడ్డి నర్సింహులు అంత్యక్రియల నిమిత్తం ఆయన కోడలుకు రూ.5వేలు ఆర్థికసాయం అందజేశారు.

● **పెద్దేముల్:** మండలంలోని నాగుల పల్లి గ్రామానికి చెందిన మట్టశ్రీనివాస్ అనే వ్యక్తి గురువారం అతిగా మద్యం సేవించి గ్రామంలో న్యూసెన్స్ చేస్తున్నాడని గ్రామ స్థులు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేశామని ఎస్ఐ గిరి చెప్పారు. అతడిలో మంచి ప్రవర్తన తీసుకురావడానికి శుక్ర వారం తహసీల్దారు కిషన్ ముందు హాజరు పరిచి బైండోవర్ చేశామన్నారు. అందుకు తహసీల్దారు కిషన్ అతడి ప్రవర్తన మార్చు కోవాలని సూచిస్తూ మరోసారి ఇలాంటి చర్యలకు పాల్పడితే రూ.2లక్షలు జరిమానా విధిస్తామని హెచ్చరించినట్లు తెలిపారు.